సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 14 మార్చి 2025 పేజీలు 8



రంజాన్ వేళలు
ఇఫ్తార్
సా. 6:22 (శుక్రవారం)
సెహరీ
ఉ. 4:58 (శనివారం)

ఈ నెల 17 నుంచి

## పది పరీక్షలు

పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు



వివరాలు 2లో...

# రబీ ధాన్యం సేకరణకు సిద్ధంకండి

- రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలి
- సరైన ప్రణాళిక, పటిష్ట సమన్వయం, నిరంతర పర్యవేక్షణ ముఖ్యం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 13, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి విజయవంతంగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయిందని.. ఇదే విధంగా రబీ (2024-25) సీజన్ ధాన్యం కొనుగోలుకు పటిష్ట ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం పౌర సరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వీసీ, ఎండీ డా. మంజీర్ జిలానీ.. రబీ ధాన్యం సేకరణ సన్నద్ధతపై వర్క్‌షాప్‌తో పాటు ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌స్పెక్షన్ మాడ్యూల్, బఫర్ గోదాముల వినియోగం, కాగిత రహిత డిజిటల్ లావాదేవీలు తదితరాలపై వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పౌర సరఫరాలు, వ్యవసాయం, సహకార, రవాణా తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చేపట్టాల్సిన చర్యలపై వీసీ, ఎండీ మంజీర్ జిలానీ పలు సూచనలు చేశారు. అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఈ-కేవైసీ తదితర అంశాలను సౌరభ్ గౌర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఖరీఫ్‌కు సంబంధించి 149 రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ద్వారా 16,353 మంది రైతుల నుంచి దాదాపు రూ. 257 కోట్ల విలువైన 1,10,738 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని.. ఇదేవిధంగా రబీకి కూడా సిద్ధంగా ఉండాలన్నారు.

మిగతా 2లో



వార్షిక జాతర మహోత్సవాలకు

## పెదప్రోలు ముస్తాబు

**50 వేల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా...**



**మోపిదేవి మేజర్ న్యూస్:** మోపిదేవి మండలంలోని పెదప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం ఈ నెల 14వ తేదీన పురస్కరించుకుని ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కోరిన కోర్కెలు తీరుస్తూ సంతాన ప్రదాయినిగా పేరొందిన శ్రీ నాంచారమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం ఈ నెల 14వ తేదీ శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహిం చనున్నారు. ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన కార్యక్రమంతో జాతర మహోత్సవం ప్రారంభమవుతుంది. పలు ప్రాంతాల నుంచి 50 వేల మందికిపైగా భక్తులు జాతరకు విచ్చేస్తారని అధికారులు అంచనా వేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక బారికేడింగ్తో క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, చాంది టెంట్లతో అలంకరణ గావించారు. ఆలయం, గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి విద్యుత్ దీపాలు,

మిగతా 2లో...

మల్లవల్లి పారిశ్రామిక కారిడార్‌కు..

## నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కేటాయించాలి



నిర్మానుష్య జగన్ కాలనీల్లో నిరుపయోగకరంగా, పాక్షికంగా నిర్మించిన విద్యుత్ లైన్ల అపహరణ పట్ల తగిన పరిష్కారం కనుగొనాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు

2



## బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు అందరికి ఆదర్శం

బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

వివరాలు 8 లో

## అన్నా క్యాంటీన్లలో మెనూ కచ్చితంగా అమలయ్యేలా చర్యలు

8



(మొదటిపేజీ తరువాయి)



## రబీ ధాన్యం సేకరణకు సిద్ధంకండి

జిల్లాలో ఈ-పంట నమోదు ఆధారంగా చూస్తే రబీలో 20,422 హెక్టార్లలో వరి వేయడం జరిగిందని.. 1,60,413 మెట్రిక్ టన్నుల మేర ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశముందని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని లక్ష్యాల మేరకు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణకు జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఆర్‌డీవోలు, పౌర సరఫరాల డీఎం, డీఎస్‌వో, డీపీవో తదితర అధికారులు సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని.. ధాన్యం సేకరణకు సరైన ప్రణాళిక, పటిష్ట సమన్వయం, నిరంతర పర్యవేక్షణ ముఖ్యమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో ఉన్న రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకుగాను వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, పౌరసరఫరాల డీఎం ఎం.శ్రీనివాసు, డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, ఆర్‌టీవో ఆర్.ప్రవీణ్, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి పది పరీక్షలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మార్చి 17 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 145 పరీక్షా కేంద్రాలలో ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరుగుతాయని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేం దుకు విద్యార్థులు 8:30 గంటలకే వారి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 11,770 మంది బాలురు,10,571 మంది బాలికలు కలిపి మొత్తం 22,341 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవు తున్నారని తెలిపారు. పకడ్బందీ పరీక్షల నిర్వహణ నిమిత్తం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, కస్టోడియన్, స్క్వాడ్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎవరికీ పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్లు, ఏ విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతిం చబడవని, ఇది ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మార్చి 17వ తేదీన తెలుగు భాష, 19న హిందీ, 21న ఆంగ్లం, 22న ఓరియంటల్ ఎగ్జామ్, 24న గణితం, 26న భౌతిక శాస్త్రం, 28న జీవశాస్త్రం, 29న ఒకేషనల్ కోర్సు (లాంగ్వేజ్), 31 లేదా ఏప్రిల్ 1న సాంఘిక శాస్త్రం పరీక్షలు జరుగుతాయని తెలిపారు.ఈ పరీక్షలకు సమాంతరంగా 23 పరీక్షా కేంద్రాలలో ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా జరుగుతాయని, మొత్తంగా 1,087 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యేంతవరకు పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండే విధంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# మల్లవల్లి పారిశ్రామిక కారిడార్‌కు నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కేటాయించాలి

### నిర్మానుష్య జగన్ కాలనీల్లో నిరుపయోగకరంగా, పాక్షికంగా నిర్మించిన విద్యుత్ లైన్ల అపహరణ పట్ల తగిన పరిష్కారం కనుగొనాలి

### ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**గన్నవరం, మార్చి 13, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలంలోని మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ వేగంగా అభివృద్ధి సాధిస్తున్న నేపథ్యంలో తదనగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు నూతన 220/33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ లో ఏర్పాటు చేయాలన అసెంబ్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వం దృష్టికి తెలియజేశారు. గురువారం అసెంబ్లీ వేదికగా గన్నవరం నియోజకవర్గంలో నెలకొన్న పలు విద్యుత్ సమస్యలను సంబంధిత మంత్రి దృష్టికి తెలియజేస్తూ తగిన పరిష్కార చర్యలు చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు ప్రసంగిస్తూ గన్నవరం మండలం పురుషోత్తపట్నం, విజయవాడ రూరల్ మండలం పాతపాడు గ్రామాల్లో 65 సంవత్సరాల క్రితం విద్యుత్ వ్యవస్థ నిర్మించినప్పటి స్తంభాలు, విద్యుత్తు తీగలు ఇప్పటికీ అవే ఉన్నందున నిరంతరం విద్యుత్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పాత లైన్లను మార్చి కొత్త స్తంభాలు, కొత్త విద్యుత్ లైన్లను వేయవలసిందిగా సంబంధిత మంత్రులకు విజ్ఞప్తి చేశారు. గత వైసిపి ప్రభుత్వం లో జగన్ కాలనీల వద్ద కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తూ విద్యుత్ లైన్లను, అక్కడక్కడ విద్యుత్ సబ్ స్టేషన్లను పాక్షికంగా నిర్మించి నిరుపయోగకరంగా వదిలేసారని, ఆ ప్రాంతాల్లో ప్రజలు ఎవ్వరు నివాసం ఉండే పరిస్థితులు లేకపోవడంతో అల్యూమినియం విద్యుత్తు తీగలు అపహరణకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరం మండలం, కొండపావులూరు, సూరంపల్లి గ్రామాల్లోని జగన్ కాలనీలో విద్యుత్తు లైన్లు నిరుపయోగంగా ఉన్నాయని అవి అపహరణకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వాటిని తరలించి మరోచోట ఉపయోగించాలని తెలిపారు. గన్నవరం మండలం వెదురుపావులూరు రెవెన్యూ గ్రామ పరిధి, ముస్తాబాద్ గ్రామపంచాయతీ, జగన్ కాలనీలో 20 కిలోమీటర్ల మేర అల్యూమినియం విద్యుత్ తీగలు అపహరణకు గురయ్యాయని వీటి విలువ 15 లక్షల నుండి 18 లక్షల రూపాయల వరకు ఉంటుందని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాధనం వృధా అయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నందున దీనికి వెంటనే పరిష్కారం కనుగొని తగిన చర్యలు చేపట్టవలసిందిగా సంబంధిత మంత్రులకు విజ్ఞప్తి చేశారు. బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ ఆరుగులను గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఆక్వా కల్చర్ శరవేగంగా వృద్ధి చెందుతున్నందున విద్యుత్ వినియోగం పెరిగి నాణ్యమైన విద్యుత్తు సరఫరా జరగడం లేదని తెలిపారు. ముఖ్యంగా మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ లో విద్యుత్ సరఫరాను అప్ గ్రేడ్ చేయవలసి ఉందని తెలిపారు. 1350 ఎకరాల్లో ప్రస్తుతం మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ విస్తరించిందని ఇప్పటికే 53 కంపెనీలు నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నాయని, రాబోయే రోజుల్లో ఇంకో 479 ఎకరాలు భూమి సేకరించడం జరుగుతుందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధినేత నారా చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన సంస్కరణలో భాగంగా ఎకరం 16.5 లక్షల కేటాయిస్తూ, 18 నెలల కాల వ్యవధిలో సంస్థ నిర్మాణం జరగకపోతే కేటాయించిన భూమిని వెనక్కి తీసుకునే ప్రతిపాదనలు ఉన్నందున రాబోయే 18 నెలల వ్యవధిలోనే 450 కంపెనీలు మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ లో రాబోతున్నట్లు తెలిపారు.



మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ లో ప్రస్తుతం 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మాత్రమే ఉందని అది కూడా 15 కిలోమీటర్ల దూరం నుండి మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ కు విద్యుత్ సరఫరా జరుగుతుందని దీనివలన తరచుగా విద్యుత్ అంతరాయం కలుగుతూ పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి విన్నవించారు. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ కు నూతన 220/33/11 కేవీ విద్యుత్ కేంద్రాన్ని కేటాయించవలసిందిగా కోరుతూ, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలోనే ఈ ప్రతిపాదన ఉందని దీనికి కావలసిన భూమిని సైతం గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే కేటాయించారని కానీ వైసీపీ ప్రభుత్వంలో దీనిని నిర్వీర్యం చేశారని అన్నారు. ప్రస్తుతం మరోసారి 220/33/11 కేవీ విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పేందుకై పునః పరిశీలన చేసి దీనిని ఏర్పాటు చేయాలని కోరారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలో, బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసి గృహ అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా సహకరించాలని సంబంధిత మంత్రులకు విజ్ఞప్తి చేశారు. మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అశోక్ లేలాండ్ సంస్థ గత వైసిపి పాలకుల నిర్వాకం వలన వెనక్కి వెళ్లిపోయిందని, సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపిన అనంతరం అశోక్ లేలాండ్ సంస్థ తిరిగి వెనక్కి వచ్చిందని తెలిపారు. ఈ నెల 19వ తేదీన అశోక్ లేలాండ్ సంస్థను మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. హిందూజా గ్రూప్ చైర్మన్ సైతం అశోక్ లేలాండ్ కంపెనీని ప్రారంభించేందుకు మల్లవల్లి పారిశ్రామిక కారిడార్‌కు వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గంలో మొదటి శాసనసభ్యులుగా పని చేసిన మహానుభావులు పుచ్చలపల్లి సుందరయ్య చెప్పిన మాటలను వ్యాఖ్యానిస్తూ ఆశతో ఉన్న వాడికి అవకాశం ఇస్తే దోచుకుంటాడు – ఆశయంతో ఉన్నవాడికి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాడు అని చెప్పిన మాటలను గుర్తు చేసుకుంటూ అశోక్ లేలాండ్ కంపెనీని గత వైసిపి పాలకులు తరిమేసిన వైనాన్ని ఉదాహరణగా చూపారు. ప్రస్తుతం అశోక్ లేలాండ్ సంస్థ తిరిగి మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ లో నెలకొల్పడం వలన విజయవాడ రైలు కనెక్టివిటీ, గన్నవరం ఎయిర్ కనెక్టివిటీ, బందరులో పోర్టు కనెక్టివిటీ అతి దగ్గరగా ఉన్నందున, మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ ఈ రాష్ట్రంలోనే మంచి పారిశ్రామిక కారిడార్ గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సుప్రీం సొల్యూషన్స్ అనే సంస్థ 300 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని కానీ మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ లో భూమి ఇవ్వలేని పరిస్థితి నెలకొని ఉంది అని తెలిపారు. అందుబాటులో ఉన్న అసైన్డ్ భూములను కూడా సేకరించినట్లయితే రాబోయే కాలంలో మరో 600 పరిశ్రమలు వస్తాయని తెలిపారు. కావున మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ కు నూతన 220 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కేటాయించవలసిందిగా సంబంధిత మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## వార్షిక జాతర మహోత్సవాలకు పెదప్రోలు ముస్తాబు

(మొదటిపేజీ తరువాయి)

సకల దేవతల ప్రతిమలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు జాతరకు భక్తులు విచ్చేస్తారు కావున ఏ విధమైన అలజడులు జరుగకుండా అవే నిగడ్డ డిఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ. చల్లపల్లి సీఐ ఈశ్వరరా వుల ఆధ్వర్యంలో ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన అమ్మ వారి గ్రామోత్సవం 15 రోజులపాటు ఇంటింకి వెళ్లి పూజలందుకుని 14వ తేదీన వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా ఆ త్రికి ఆలయ ప్రవేశం చేస్తారు. అమ్మవారి ఆలయ ప్రవేశం చేయగా పవ ళింపు సేవా కార్యక్రమంతో 15వ తేదీ వార్షిక జాతర మహోత్సవం మ గియ నున్నట్లు ఆలయ కమిటీ కార్యదర్శి కెవిఎన్.కె.కోటేశ్వరరావు తెలిపారు.

### ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా పెదప్రోలు అదలకి పాంచాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పా టు చేశారు. అన్నమాచార్య కీర్తనలు. కూచిపూడి, భరత నాట్యం, భక్త చింతా మణి, బాలనాగమ్మ, సింగర్ భారవి, రవి మెలోడియస్ ఆధ్వర్యంలో సంగీత విభావరి ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అవస రమైన ఏర్పాట్లు చేసినట్లు కోటేశ్వరరావు తెలిపారు.

# దొంగతనం కేసులో నిందితుడికి జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మాచవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో నిందితుడైన కందుల విగ్నేశ్వర రావు అలియాస్ విగ్నేష్ పై నేరం ఋజువైనందున గురువారం ఒకటవ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం.ఎస్.కరిముల్లా నిందితుడికి ఏడు నెలల 21 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. విజయవాడ, మొగలరాజపురం ఏరియాకు చెందిన ఫిర్యాది బైక్ ఫైనాన్స్ కార్యాలయంలో పని చేస్తున్నట్లు మొగలరాజపురం ఏరియాలో తన కుటుంబంతో నివసిస్తున్నట్లు, ప్రతి రోజూ లాగా ది.20.06.2024 తేదిన రాత్రి సమయంలో ఇంటి దగ్గరలో తన కె. టి. ఎం. బైకును పార్క్ చేసినట్లు మరుసటి రోజు ఉదయం వచ్చి చూసుకునే సరికి బైక్ కనిపించలేదని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పార్క్ చేసి ఉన్న బైక్ ను దొంగిలిచినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై మాచవరం పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు. దర్యాప్తులో భాగంగా సంఘటన జరిగిన ప్రదేశంలో సేకరించిన ఆధారాల ఆధారంగా చేసుకుని అనుమానితుల పై నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో వారికి రాబడిన సమాచారం మేరకు ది.08.07.2024న విజయవాడ బుడమేరు మధ్యకట్ట ఏరియాకు చెందిన కందుల విగ్నేశ్వర రావు అలియాస్ విగ్నేష్ (25)ను మాచవరం పోలీస్ వారు పిటి వారెంట్ పై అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్ట్ చేసి కోర్ట్‌లో హాజరుపరచడం విచారణ అనంతరం విజయవాడ బుడమేరు మధ్యకట్ట ఏరియాకు చెందిన కందుల విగ్నేశ్వర రావు అలియాస్ విగ్నేష్ (25) పై నేరం ఋజువైనందున ది.13.03.2025వ తేదీన ఒకటవ అడిషనల్ చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ ఎం.ఎస్.కరిముల్లా నిందితుడికి ఏడు నెలల 21 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. ఉమావతి, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వర రావు, ప్రస్తుత మాచవరం ఇన్స్పెక్టర్ ప్రకాష్, అప్పటి మాచవరం సబ్-ఇన్స్పెక్టర్ ఎ. వి. శ్రీనివాస్, సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 08 మంది. సాక్షులను కోర్టులో విచారించడం జరిగింది.

పాడి చెత్త నుంచి తయారయ్యే ఆర్డీఎఫ్ని కనీసం 15 శాతానికి తగ్గకుండా

# సిమెంట్ తయారీకి ఉపయోగించాల్సిందే...



విజయవాడ, మేజర్ న్యూస్ : 2018 కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన యస్.డబ్ల్యూ.యం. (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ) రూల్స్ ప్రకారం సిమెంట్ కిల్న్ లలో వాడే బొగ్గు శాతాన్ని తగ్గించి దానికి బదులుగా కనీసం 15 శాతానికి తగ్గకుండా మునిసిపల్ ఘన వ్యర్థాల నుంచి వచ్చిన ఆర్డీఎఫ్(ఉత్పన్న ఇంధనాన్ని తిరస్కరించడం)ని సిమెంట్ తయారీకి వినియోగించాలని తెలియచేస్తూ కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆదేశాల్ని పాటించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డా. పి.కృష్ణయ్య సిమెంట్ కంపెనీ యాజమాన్యాలకు స్పష్టం చేసారు. ఈసమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 23 సిమెంట్ కంపెనీ ల యాజమాన్యాలు పాల్గొనగా పలు కీలక విషయాలని చర్చించారు. మన రాష్ట్రంలో ఉన్న 123 అర్బన్ లోకల్ బాడీస్ నుంచి దాదాపు ప్రతి రోజు 7 వేల టన్నుల చెత్త వస్తుందని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన చెత్తని కూడా కలుపుకుంటే అది మరిన్నివేల తన్నులు అవుతుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. ఆలా వచ్చిన చెత్తని ఈ రోజు కారోజు ప్రాసెస్ చేసి రాష్ట్రంలో డంపింగ్ యార్డ్ అనేది లేకుండా చేయాలనే చంద్రబాబు సంకల్పించిన ఉద్యమానికి సిమెంట్ కంపెనీ ల యాజమాన్యాలు కూడా తమ వంతు సహకారం అందించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ స్పష్టం చేసారు. 2018 లో కేంద్ర ప్రభుత్వం సిమెంట్ కంపెనీలకి ఇచ్చిన ఉత్తర్వులని తప్పనిసరిగా అమలు చేస్తూ సిమెంట్ తయారీలో ఆర్డీఎఫ్(ఉత్పన్న ఇంధనాన్ని తిరస్కరించడం )ని ఉపయోగించడంతో పాటు దశల వారీగా వాడకం శాతం కూడా పెంచాలని కోరారు. అందులో భాగంగా మొదటి సంవత్స రం 6 శాతం ఆర్డీఎఫ్ని అన్ని సిమెంట్ కంపెనీలలో వాడాలని అలాగే రెండవ సంవత్సరం దానిని 10 శాతానికి పెంచాలని, మూడవ సంవత్సరం 15 శాతం ఆర్డీఎఫ్ని సిమెంట్ తయారీలో వినియోగించాల్సిందేనని స్పష్టం చేస్తూ, ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్కి 400 కిలోమీటర్ల పరిధిలో ఉన్న సిమెంట్ కంపెనీ నిర్వాహకులు ఈ ఆదేశాల్నితప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని చైర్మన్లు పట్టాభిరామ్,క్రిష్ణయ్య సిమెంట్ కంపెనీ యాజమాన్యాలకు స్పష్టం చేసారు. ప్రపంచంలో ఉన్న పలు దేశాలలో ఉన్న సిమెంట్ పరిశ్రమల లో ఆర్డీఎఫ్ వాడకం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారని, యూరోపియన్ పరిధిలో ఆర్డీఎఫ్ వాడకం 44 శాతం ఉండగా, యూయస్ఏ లో దాదాపు 20 శాతం ఉందని మన దేశంలో మన రాష్ట్రంలో కూడా ఆర్డీఎఫ్ శాతం పెంచడం కోసం సిమెంట్ కంపెనీలు చొరవ చూపించాలని చైర్మన్లు పట్టాభిరామ్, క్రిష్ణయ్య తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సిమెంట్ కంపెనీ లు సిమెంట్ తయారీలో ఆర్డీఎఫ్ వాడకం పెంచడం కో సం ఒక జాయింట్ టెక్నికల్ కమిటీ ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుం దని ఈ కమిటీలో సిమెంట్ కంపెనీ యాజమాన్యాలు నుంచి కొంతమంది ప్రతి నిధులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి కొంతమంది ప్రతినిధులు భాగస్వాములు అవుతారని స్వచ్ఛ ఆంధ్ర కా ర్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డా.పి. కృష్ణయ్య తెలియచేసారు. ఈ సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డా.పి.కృష్ణయ్య, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సిఓఓ దశరథ రామిరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సి ఈ డాక్ట ర్ పి.ప్రసాదరావు, జేసీ ఎం రాజశేఖర్, పలు సిమెంట్ కంపెనీల యజమానులు పాల్గొన్నారు.

# సబ్ ట్రెజరీ ఉద్యోగి వెంకటరెడ్డి అరెస్టు

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : అవనిగడ్డ సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఇటీవల వచ్చిన అవినీతి ఆరోపణలపై జిల్లా ట్రెజరీ అధికారి ఎస్ రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అవనిగడ్డ డి.ఎస్.పి టి విద్య శ్రీ విచారణ నిర్వహించి రూ 1.58 కోట్ల రూపాయలు దారి మళ్లించిన సీనియర్ అకౌంటెంట్ టి.వెంకటరెడ్డిని అరెస్టు చేసి సబ్ ట్రెజరీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీటు తదితర అంశాలను వెంకటరెడ్డి సమక్షంలో పరిశీలించారు అనంతరం కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. నిధుల దుర్వినియోగాన్ని సకాలంలో గుర్తించినందు కు ఎస్ టి ఓ ఆదిశేషు పై సస్పెన్షన్ వేటు వేశారు. అవనిగడ్డ సబ్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్గా పనిచేస్తున్న టంటం వెంకటరెడ్డి 1.58.44.569 రూపాయల మొత్తాన్ని డూప్లికేట్ బిల్లులను సృష్టించి 2023లో రెండు నెలల వ్యవధిలోనే ఈ మొత్తాన్ని వెంకటరెడ్డి తన పేరుట ఉన్న ఖాతాలు తన బంధువుల పేరు ఉన్న ఖాతాలలో జమ చేయించారని జిల్లా ట్రెజరీ అండ్ అకౌంట్ అధికారి ఎస్ రవికుమార్ అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంకటరెడ్డి 2022 జూలై నుండి సీనియర్ అకౌంటెంట్ గా పని చేస్తూ విధులు నిర్వహిస్తూ 2023 జూలై నుండి సెప్టెంబర్ వరకు సీఎం ఎఫ్ ఎస్ పేస్ టు సీఎం ఎఫ్ ఎస్ వన్ మధ్య ఉన్న లోపాన్ని తనకు అనుకూలంగా మలుచుకుని 22 క్లైమ్లలో ఔకతవకలకు పాల్ప



డ్డారని ఫిర్యాదులో పేర్కొనగా దీని కారణంగా ప్రభుత్వానికి 1.58 కోట్ల మేర నష్టం వాటిల్లగా అందులో నుండి 1.50 మొత్తాన్ని నాలుగు ఖాతాలకు దారి మళ్లించినట్లుగా విచారంలో వెల్లడైందని అన్నారు. వెంకటరెడ్డి తన వ్యక్తిగత ఖాతా లకు 6099286 తన భార్య శ్రీముఖి అకౌంట్ కు 5678253 ఇంటి సమీపంలోని టీవీ కిషోర్ అకౌంట్ కు 5.04266 మొత్తాన్ని దారి మళ్లించినట్లుగా వెల్లడైందన్నారు. చందు కళ్యాణి అకౌంట్ కు 2763804 మొత్తాన్ని జమ చేసినట్లు రవికుమార్ తన ఫిర్యాదులో పేర్కొనడంతో విచారణ నిర్వహించిన డి.ఎస్.పి సి ఐ యువకుమారులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

# నిర్వాసితులకు అద్దె బకాయిలు చెల్లించాలి



గన్నవరం, మార్చి 13, మేజర్ న్యూస్ : విమానాశ్రయ విస్తరణలో ఇల్లు కోల్పోయి అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారికి వెంటనే అద్దెబకాయిలు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం దావాజీగూడెం గ్రామంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమం నిర్వహించారు. దళిత వాడలో ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయ విస్తరణలో ఇల్లు కోల్పోయి అద్దెళ్లలో ఉంటున్న 48 కుటుంబాలు తమ బాధను నాయకుల వద్ద వెళ్ళబోసుకున్నాయి. తొమ్మిదేళ్లుగా అద్దె బకాయిలు కింద ఒక్కొక్కరికి ఐదు లక్షల నుంచి ఆరు లక్షల వరకు రావాలని చెప్పారు. బుద్దవరం అల్లాపురం పంచాయతీ పరిధిలో 423 మంది నిరుపేదలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఇళ్ల స్థలాలు ఇచ్చారు కానీ ఇల్లు కట్టించి ఇవ్వలేదన్నారు. ఒక్కొక్కరికి తొమ్మిది లక్షలు కేటాయించి వీళ్ళనిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా రాలేదని ఈ ప్రభుత్వం లోనైనా పేదలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో స్థలాలు కేటాయింపు చేసి దానిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకపోవడం వల్ల పేదలకు సొంత ఇంటి కల నెరవేరలేదన్నారు. పక్కా ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పిన పాలకుల మాటలు నీటి మీద రాతలు అయ్యాయని విమర్శించారు. ఏళ్లు గడుస్తున్న పేదలకు న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదని, గతంలో అనేక సార్లు ఆందోళనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలు అధికారుల చుట్టూ తిరుగుతున్న కనికరించడం లేదని మండిపడ్డారు. ఈ ప్రభుత్వమైనా స్పందించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బడుగు మరియదాసు, మోటమర్రి నాగ బ్రహ్మచారి, మిరప నాగేశ్వరరావు, ఏసుదాసు, తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి మహిళ మృతి



గుడివాడ, మేజర్ న్యూస్: గుర్తు తెలియని రైలు నుంచి జారిపడి మహిళ మృతిచెందిన సంఘటన మోటూరు – మండవల్లి గ్రామాల మధ్య జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 30, 35ఏళ్ల వయస్సు ఉన్న మహిళ మృతదేహం మోటూరు రైల్వే స్టేషన్ నుండి మండవల్లి రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో 51/7–9 కిలో మీటర్ల పరిధిలో చనిపోయి పడి ఉంది. గురువారం ఉదయం 9 గంటల సమయంలో ఆన్ డ్యూటీ కీమెన్ ఈ విషయాన్ని గుర్తించి తెలియజేశారు. సదరు మృతురాలు గుర్తుతెలియని రైలు బండి నుండి జారిపడి తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయిందన్నారు. మృతురాలి వివరాలు తెలిసినవారు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796570 సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలియజేశారు.

## సీనియర్ పాత్రికేయులకు బీజేపీ నేతలు పరామర్శ

అవనిగడ్డ, మేజర్ న్యూస్: సీనియర్ పాత్రికేయులు సంఘ్ కార్యకర్త దీవి సారంగపాణి అయ్యంగార్ ని బిజెపి నేతలు పరామర్శించారు. సారంగపాణి ఇటీవల మోకాలు నొప్పులు కారణంగా రెండు కాళ్లకు ఆపరేషన్ చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో అవనిగడ్డ నియోజకవర్గ బిజెపి నాయకులు తుంగల వెంకటగిరి అవనిగడ్డ కంద నుండి కోల శివన్నారాయణ లు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గుడ్లవల్లేరులో క్యారీ బ్యాగులు వాడరాదు, అమ్మరాదు



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు నేతృత్వంలో గ్రామంలోని పచారీ దుకాణాలు, సూపర్ బజార్లు, చికెన్ సెంటర్లు, కూరగాయల మార్కెట్లు, అన్ని రకాల వ్యాపార దుకాణాలలో ప్లాస్టిక్ సంచులు, క్యారీ బ్యాగ్ల వాడకం, అమ్మకం చేయరాదని దుకాణాల యాజమానులకు పంచాయతీ సిబ్బంది తెలిపారు. అలాగే మార్చి 15వ తేదీ స్వచ్ఛ శనివారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ ఆఫీసునందు జరిగే సమావేశంకు గ్రామంలోని వ్యాపార దుకాణాదారులందరూ తప్పక హాజరుకావాలని తెలియచేసినారు. కార్యాలయం సిబ్బంది పవన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మినుము పంటపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ



గుడివాడ, మేజర్ న్యూస్ : మినుముపై జల్లిన పురుగు మందు వల్ల పంట నష్టపోయిందని చిరిచింతల గ్రామానికి చెందిన రైతులు ఇచ్చిన ఫిర్యాదుపై గురువారం శాస్త్రవేత్తల బృందం పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి జి అనంతలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి, శ్రీదేవిలు ఇచ్చిన ఫిర్యాదులపై కేవీజే ఘంటాశాల ప్రిన్సిపల్ సైంటిస్టు సుధా రాణి, లహరిలు పంటను పరిశీలించడం జరిగిందన్నారు. వారు ఇచ్చే ఫిర్యాను బట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం మినుము తీస్తున్న రైతులను పొలాం దిగుబడిపై ఆరా తీయడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఎ శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముగిసిన పోషణభి ఫడాయిభి శిక్షణ



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : పోషణభీ పడాయిభీ పై గుడ్లవల్లేరు మండలం అంగలూరులో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ తరగతులు గురువారం ముగిసాయి. గుడివాడ సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్, ఏసిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్ వాణి లు అంగన్వాడీ కేంద్రాలు పోషణ కేంద్రాలుగా మాత్రమే కాక, నైపుణ్య కేంద్రాలుగా తీర్చిదిద్దాలని శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా కవిత్రి మెల్లమాంబ జయంతి వేడుకలు

**నందిగామ, మార్చి 13, మేజర్ న్యూస్:** రామాయణము తెలుగులో అనువదించిన మొట్టమొదటి మహిళ కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందిగామలో శాలివాహన సంఘ సభ్యులు, మొల్ల భక్తులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు పూల మాలలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొర్లికొండ సీతారామయ్య, కాసర్ల లక్ష్మీనారాయణ, తోగటి నరేంద్ర కుమార్, తోర్లికొండ శ్రీనివాసరావు, బొమ్మెన సురేష్, కొ రంపల్లి బ్రహ్మం, సిరి వేరు క్రాంతి. తొర్లకొండ సాంబయ్య, రాజారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని సీతారామయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అధికారికంగా ఈ కార్యక్రమాన్ని ప్రకటించినందుకు గవర్నమెంట్ ప్రోగ్రాముగా చేసే జీవో ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## మొల్ల, చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన డిఆర్ఓ చంద్రశేఖర్ రావు



**మచిలీపట్నం మేజ ర్ న్యూస్ :** జిల్లా వెనుకబడిన తరగ తుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురు వారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మీటిం గ్ హాల్‌లో నిర్వహించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల)జయంతి కార్యక్రమంలో పాల్గొని మొల్ల చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన డిఆర్ఓ చంద్రశేఖర్ రావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి జి.రమేష్ జిల్లాలోని కుమ్మరి,శాలివాహన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జయకేతనంకు తరలిరండి

### మచిలీపట్నం జనసేన పార్టీ శ్రేణుల పిలుపు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు,వల్లభనేని బాలశౌరి జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆదేశాల మేరకు, జనసేన నాయకులు మాట్లాడుతూ పిఠాపురంలో జరగబోవు ఆవిర్భావ సభకు మచిలీపట్నం నుంచి బస్సులు, కార్లు జనసేన పార్టీ శ్రేణుల కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాల యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 7 గంటలకు జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ వందన సమర్పణ అనంతరం పట్టణ పరిధిలో ర్యాలీ నిర్వహించి పిఠాపురం బయలు దేరి వెళ్లే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు జనసేన పార్టీ శ్రేణులం దరూ రేపు శుక్రవారం ఉదయం6గంటలకు,మచిలీపట్నం కార్యాలయానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు పిఠాపురంలో అంగరంగ వైభవంగా సభ ఏర్పాట్లు జరుగుతున్నాయని వేదికపై 250 మంది అతిథులకు,సభా ప్రాంగణంలో 2,50,000 వేల మంది ఆశీనులు అయ్యే విధంగా ఆవిర్భావ సభను తీర్చిదిద్దుతున్నారని తెలిపారు సభకు విచ్చేసే వారికి తాగునీరు, అల్పాహారం, పండ్లరసాలు, పుచ్చముక్కలు, మజ్జిగ భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పినిశెట్టి ఛాయాదేవి, గడ్డంరాజు, గళ్ళాతిమోతి, వంపు గడవల చౌదరి, కొట్టే వెంకట్రావు, శాయనశివ, వడ్డీ చిరంజీవి, తోట రాజేష్, కొక్కు లక్ష్మణ, నరహరశెట్టి రాంజ్యోతి, పెదశింగు చిరంజీవి, పినిశెట్టివేణు, రామారావు, కూనపు రెడ్డిప్రసాద్, రమేశ్, సునీల్, దగాని సుబ్బారావు, దీక్షిత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మొల్లమాంబ తెలుగు సాహిత్య సేవలు చిరస్మరణీయం



### కవయిత్రి మొల్లమాంబ(మొల్ల) జీవితం ఆదర్శనీయం

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 13, మేజర్ న్యూస్ :** రామాయణాన్ని సంస్కృతం నుండి అందరికి అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోకి అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) అందించిన సాహిత్య సేవలు, చిరస్మరణీయంగా నిలిచిపోతాయని మొల్ల జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు. తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కవయిత్రి మొల్ల జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ముఖ్య అతిదిగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు రచయిత్రి కీర్తిశేషురాలు మొల్ల చిరుప్రాయంలోనే శ్రీరామ చరిత్రను వచన కావ్యంగా రచించారన్నారు. మొల్ల చురుకుదనం, ప్రజ్ఞను గమనించిన రాయలు వారు ఆమెను సత్కరించి ప్రోత్సహించడం జరిగిందన్నారు. శ్రీకంఠేశ్వరుని దేవాలయంలో ఐదు రోజుల పాటు రేయింబవళ్ళు మల్లమ్మ పద్య రామాయణంను మూడు ప్రతులుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. మొదటి రామాయణ ప్రతి హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి చేరిందని అప్పటి విద్యా శాఖ మంత్రి ఆదేశాలతో ముద్రణ గావించి మొల్ల రామాయణంగా ప్రసిద్ధి పొందిందన్నారు. రెండవ ప్రతి తమిళనాడులోని తంజావూరు సరస్వతీ గ్రంధాలయం మూడవ ప్రతి కడప జిల్లా సి.పి. బ్రౌన్ గ్రంధాయానికి చేరాయన్నారు. తెలుగు సాహిత్య రంగానికి మొల్లమాంబ చేసిన సేవలు, తేట తెలుగు పద్య కావ్యం మొల్ల రామాయణం, ఆమె వర్ణనా మాధుర్యం తదితరాలను స్మరించుకున్నారు. చిన్న చిన్న పదాలతో గొప్ప అర్థం వచ్చేలా రచన చేసిన ఆమె సాహిత్య ఔన్నత్యం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి యం లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఏవో ఎస్ శ్రీనివాసరెడ్డి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి. మహేశ్వరరావు, సహాయ బిసి సంక్షేమ అధికారి పి. శ్రీనివాసరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎ రజినీ కుమారి, బి. హేమ ప్రియా, కె.మోజస్, టి. ఆంజనీయులు, పర్యవేక్షకులు ఎస్. జయజ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు, సిహెచ్ గంగాధరం, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్త విక్కుర్తిని కలిసిన ముస్లిం పెద్దలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కోడూరు మండలంలోని పెదగుడుమోటు గ్రామానికి చెందిన దర్గా ముస్లిం పెద్దలు ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి ఉరుసు మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు. గురువారం స్థానిక విక్కుర్తి కార్యాలయంలో కలిసి హజరత్ బెంగాలిషా బాబావలి ఉరుసు మహోత్సవం వివరాలు తెలిపారు. మార్చి నెల 22, 23వ తేదీలలో పెదగుడుమోటులో ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటారు. 22వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ఆటగుర్రము, మేళములతో ఊరేగింపు నిర్వహిస్తారు. 23వ తేదీ ఆదివారం రోజున రాత్రి 7 గంటలకు దర్గా వద్ద దీపారాధన ( చిరాఖ ) జరుగుతుందని, ఆయా కార్యక్రమాలలో పాల్గొనవలసినదిగా ఆహ్వాన పత్రికను వెంకట శ్రీనివాసరావుకు అందించారు. దర్గా కమిటీ సభ్యులు అబ్దుల్ కలీం, షేక్ యూసూఫ్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ రహీమాన్, మహమ్మద్ యూనూస్, మహమ్మద్ అతావుల్లా, దర్గా పూజారి ఎండి జహీరూల్లా తదితరులు ఉరుసు మహోత్సవాలకు విక్కుర్తిని ఆహ్వానించారు.

# జాతీయ రహదారి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి




**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే ఇబ్రహీంపట్నం టు జగదల్పూర్ జాతీయ రహదారి పనులు చేపట్టాలని గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ పాల్గొని మాట్లాడుతూ రామచంద్రపురం గ్రామంలో జాతీయ రహదారి అనేక మలుపులతో ఉండేదని నేషనల్ హైవే అథారిటీ వారు బైపాస్ రోడ్డు నిర్మాణం చేయకుండా గ్రామంలో పదుల సంఖ్యలో ఇల్లు కోల్పోతున్న నిర్వాసితుల మాటలు పట్టించుకోకుండా ఇళ్లను కూల్చి పది సంవత్సరాలు గడుస్తున్న రోడ్డుపై నేటికి తట్ట మట్టి పోయకుండా రోడ్డు నిర్మాణం చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామచంద్రపురం గ్రామానికి కూతవేటు దూరంలో నేషనల్ హైవే అథారిటీ వారు టోల్గేట్ నిర్మించుకొని ఫీజులు వసూలు చేస్తున్నారని, ఈ రోడ్డు పై ప్రయాణించాలంటే ఇది జాతీయ రహదారా లేక డొంక రోడ్డా అనే సందేహం కలుగుతుందని ప్రతిరోజు ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉందని ప్రయాణికులు తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు ఈ రోడ్డు మీద ప్రయాణిస్తుంటే సముద్రంలో నీటి అలలపై నావలాగా తేలి ఆడుతున్నారని ప్రయాణం నిత్య నరకంగా మారిందని ఏ క్షణంలో ఏ ప్రమాదం ఎటు నుంచి ముంచుకొస్తుందోనని ప్రయాణికులు వాహనదారులు భయపడుతున్నారని తెలిపారు. నిత్య నరక యాతనంగా మారిన ఈ రోడ్డుపై రోడ్డు నిర్మాణం చేయకుండా టోల్ ఫీజు వసూలు చేయకూడదని వెంటనే టోల్ ఫీజు వసూలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రోడ్డు కిరువైపు ఉన్నటువంటి గృహాల వాళ్ళు దుమ్ము ధూళి పడి ఆరోగ్యాలు చెడిపోయి ఆసుపత్రి పాలు అవుతున్నారని కనీసం రోడ్డుపై ఉదయం పూట సాయంత్రం పూట ట్యాంకర్లతో నీళ్లు కూడా పోయడం లేదని శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా గ్రామస్తులను సమీకరించి రోడ్డు నిర్మాణం పూర్తి చేసే వరకు ఉద్యమ ఉధృతం చేసి రోడ్డును దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, చిలుకూరు వెంకటేశ్వరరావు,ఎస్ కే నాగులు మీరా, కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్, ఆయాల సంఘం జిల్లా కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు, సిపిఐ ఏ కొండూరు మండల పార్టీ కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే సుభాని, ఏఐ వైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ యాసిన్, సిపిఐ సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, కే.కృష్ణ, తేళ్లూరి సంగీతరావు, జి అంజిరెడ్డి,మహిళా సమాఖ్య నాయకులు కోలా లక్ష్మీకాంతం, ఉమ్మడి సుశీల భూక్య చిట్టెమ్మ, కంది సరోజినీ, లలిత, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# చురుకుగా దివిసీమ జీవనాడి పులిగడ్డ ఆక్విడెక్ట్ అభివృద్ధి పనులు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ జీవనాడి పులిగడ్డ ఆక్విడెక్ట్ అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధతో మంజూరు చేయించిన రూ.కోటి పది లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్టు వద్ద నాలుగు పనులుగా చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గురువారం ఎమ్మెల్యే తన యుడు మండలి వెంకట్రామ్, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావులు ఆక్విడెక్ట్ రెయిలింగ్ పునరుద్ధరణ, ఆక్విడెక్ట్ సర్ ప్లస్ ఎస్కేప్ షట్టర్ల ఏర్పాటు, రైట్ ఫ్లాంక్ రెగ్యులేటరుకు షట్టర్ల ఏర్పాటు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ దివిసీమకు ప్రధాన జల మార్గంగా తాగు సాగునీటిని అందిస్తూ దశాబ్దాలుగా దివిసీమకు సేవలు అందిస్తున్న పులిగడ్డ ఆక్విడెక్ట్ కాపాడుకునేందుకు గత వైసిపి ప్రభుత్వంలో మండలి బుద్ధప్రసాద్ ఎన్నిసార్లు పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. వైసీపీ పాలకులు పులిగడ్డ ఆక్టిడెక్ట్ మరమ్మత్తు పనులు తూతూమంత్రంగా నిర్వహించి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పులిగడ్డ ఆక్విడెక్ట్ కాపాడుకునేందుకు నిధులు మంజూరు చేయించి రూ.కోటీ పది లక్షలతో అభివృద్ధి చేయిస్తున్నట్టు తెలిపారు. వారి వెంట ఇరిగేషన్ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, నాయకులు గుడివాక శివరావు, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, మండలి రామ్మోహనరావు, మండలి శేషు, సింహాద్రి పవన్, మండలి సుధీర్ తదితరులున్నారు.

# వాగులు పై వంతెనలు నిర్మాణం చేపట్టండి

## రైతులు గ్రామస్తుల వేడుకోలు



**కంచికచర్ల మార్చి 13 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో పొలాలకు, అడవికి వెళ్లి కట్టెల డొంక, పైల డొంక రోడ్లకు మధ్యలో తోళ్ల వాగు, ఏనుగు గడ్డ వాగులపై వంతెనలు నిర్మించాలని గొట్టుముక్కల రైతులు గ్రామస్తులు అధికారులను, నాయకులను వేడుకుంటున్నారు.దశాబ్దాలుగా ఈ గ్రామ రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న కార్యరూపం దాల్చట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2018లో ఈ డొంక రోడ్లో వాగుల పై వంతెనలు నిర్మించాలని అప్పటి లోకసభ సభ్యులు కేశినేని నానిని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,రైతులు కోరారు. దీనిపై స్పందించిన కేశినేని నాని ఏనుగు గడ్డ వాగు, తోళ్ల వాగులపై వంతెనల నిర్మాణానికి 96 లక్షలు ప్లస్ 96 లక్షల చొప్పున 1.92 కోట్లు మంజూరు చేశారు. 2019లో ఈ వంతెనల నిర్మాణానికి కేశినేని నానితో పాటు అప్పటి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శంకుస్థాపన చేశారు. వంతెన నిర్మాణం దాదాపు పూర్తి అవుతుందని పొలాలకు, అడవిలో ఉన్న మద్దులమ్మ తల్లి దేవాలయానికి వెళ్లేందుకు మార్గం సుగమం అయిందని రైతులు,ప్రజల సంతోషించారు.కానీ 2019 ఎన్నికలు సమీపించడంతో ఆనిధులు కాస్త ఆగిపోయాయి. తిరిగి 2022లో ఈ నాయకులే ఈ వంతెనల నిర్మాణానికి రెండు కోట్లు కు పైగా కేటాయిస్తూ నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు.అయితే ఈ మధ్యలో రాజకీయాలు మారడంతో ఈ టెండర్లు కూడా రద్దు అయిపోయాయి. ఈ క్రమంలో గొట్టుముక్కల గ్రామ ప్రజలకు ఈ వంతెనల నిర్మాణం అందని ద్రాక్షల మారింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అయినా స్పందించి ఈ వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేయాలని గ్రామ రైతులు,ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆకలిగా ఉన్న వారికి అన్నం పెట్టడమే లక్ష్యం..



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** సయ్యదినా షైక్ అబ్దుల్ ఖాదిర్ గిలానీ అల్ హాసని వల్ హుస్సేనీ గౌసుల్ వర గౌసె ఆజమ్ దస్తగీర్ వారి లంగర్ షరీఫ్ మహా దివ్య అన్న సంతర్పణ కార్యక్రమాన్ని జంపనీలో నీ ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్ లో నిర్వహిస్తున్నట్లు నిజాం బాబా తెలిపారు. దర్బార్ లో గురువారం ఉపవాస దీక్ష పరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిజాం బాబా మాట్లాడుతూ దివ్య కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి సంపూర్ణ ఆశీస్సులతో సయ్యిదున షైక్ అబ్దుల్ ఖాదిర్ గిలానీ వారి అంతర్జాతీయ పిఠాధిపతి అల్ షైఖ్ అల్ సయ్యద్ హషిమ్ మన్సూరుద్దీన్ అల్ గిలానీ అల్ ఖాద్రి అల్ బాగ్దాదీ వారు ప్రసాదించిన ఖిలాఫత్ – సజ్జాదా అల్ ఖాద్రియ ప్రాంగణం ఆస్థాన అతా ఏ బాగ్ ఏ సర్కార్ తాజుల్ ఔలియా దర్బార్ జంపని లో నిర్వహిస్తున్నట్లు సజ్జాదా అల్ ఖాద్రియ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామి షా తాజ్ ఖాదరీ సోహార్వర్ది అతా నిజాం బాబా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఖాద్రియా సూఫీ తత్వ స్థాపకులు సయ్యాదిన షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ వారు శతాబ్దాలుగా ప్రపంచం లోనే అత్యంత ప్రాముఖ్యం చెందిన సూఫీ జగద్గురుగా ప్రసిద్ధి చెందారు అన్నారు. వారి ఉన్నత ఆలోచన మరియు మహనీయఖాద్రియ సూఫీ తత్వానికి ప్రపంచం అంతటా అనేక శిష్యులు ఉన్నారన్నారు. గౌసుల్ అజామ్ దస్తగీర్ అని, పిరనే పీర్ అని వారిని శరణు కోరే కోటానుకోట్ల భక్తులు ఈనాటికి వారి కరుణకు పాత్రులవుతూ జీవితం లో శాంతి సౌభాగ్యాలతో సంతోషంగా కళకళలాడుతూ వారి దయతో జీవితాలను గడుపుతున్నారని, గౌసెపాక్ వారు దైవభక్తి, వినయం, అభ్యాసం, సౌమ్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారని అతా నిజాం బాబాపేర్కొన్నారు. షేక్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ, గౌస్-ఎ-అజామ్ వారు వారి బోధనలలో విశ్వాసం, జ్ఞానం, ధర్మబద్ధమైన ప్రవర్తనను నొక్కి చెప్పారన్నారు. సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ మహనీయులు వారి జీవితం, దైవభక్తి ఎంతో ఆదర్శవంతమైనదని ప్రజలు తమ సొంత ఆలోచన, ప్రవర్తనను సంస్కరించుకోవాలని వారు నిరంతరం సలహా ఇచ్చేవారునిజమైన అర్థంలో ఎల్లప్పుడూ దేవుడిని ప్రేమించాలని, అతి ముఖ్యమైన ఆరాధన – పేదలకు, పేదల కుటుంబాలకు సహాయం చేయడం, ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇవ్వడం అని వారు చెప్పారన్నారు. అందరూ వారి బోధనల ద్వారా ప్రభావితమయ్యారనిమరియు అన్నింటికంటే ముఖ్యంగా సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జిలాని వారు జీవితంలో ఎప్పుడూ భౌతిక శక్తి, సంపదకు ప్రాముఖ్యత ఇవ్వలేదన్నారు. ఆయన భక్తి, సరళత, చట్టబద్ధమైన సంపాదన, మానవాళికి సేవ చేయడంపై ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఉపవాస దీక్షను ఆచరించే వారికి పదకొండవ రోజు పోషకమైన ఇఫ్తార్ విందు, కుల, మత, జాతి, వర్గ భేదం లేకుండా అందరికి లంగర్ షరీఫ్ – మహా దివ్య అన్న సంతర్పణ ఘనంగా నిర్వహిస్తున్నట్లు, రంజాన్ మాసం 30 రోజులు ఉపవాస దీక్ష లో ఉన్నవారితో పాటు కుల మత భేదం లేకుండా అందరికి అన్న సమారాధన దైవ కృపతో, సూఫీ మహనీయులు ఆధ్యాత్మిక చక్రవర్తి స్ఫూర్తిప్రదాత గురుదేవులు పీర్ ఓ ముర్షిద్ హుజూర్ హజరత్ సూఫీ ఖ్వాజా ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బోగ్దాదీ బాబా చీమలపాడు వారి దివ్య ఆశీస్సులతో ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు అతా నిజాం బాబా తెలిపారు.



## ఘనంగా మద్దుకూరు సాయిబాబు వివాహ వేడుక

**నందిగామ, మార్చి 13, మేజర్ న్యూస్ :** పట్టణం లోని శ్రీకరం కళ్యాణ మండపంలో సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ మద్దుకూరి సాయిబాబా వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయాల పార్టీల ప్రముఖులు వివాహ కార్యక్రమం లో నూతన వధూవరుల మద్దుకూరు సాయిబాబు, త్రైలోక్య అను తేజస్విని లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీ ఎంపీ కేసినేని నాని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా ) తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**రెడ్డిగూడెం, మార్చి 13, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం పేదల వైద్య ఖర్చులకు పెద్దపీట వేస్తుందని మండల టిడిపి అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వ ర్రెడ్డి అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు గురువారం నాగేశ్వర రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి అందజేశారు అనంతమైన ఆయన మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలానికి. 20 మంది లబ్ధిదారులకు 739,273 సహాయ నిధి నుండి చెక్కులు అంజూరయ్యాయని. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ప్రజలు మర్చిపోయారని. కూటమి ప్రభుత్వం రావడంతోనే పేదల వైద్య ఖర్చులకు పెద్దపీట వేస్తూ వారి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ఆయన అన్నారు. లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధులు మంజూరు చేసిన వసంత కృష్ణ ప్రసాద్ కి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతురాజు బాలకృష్ణ, ఉయ్యూరు సుబ్బారెడ్డి, కుమ్మరి రామారావు, కంచర్ల చంద్రావు, మాజీ ఎంపీటీసీ మల్లాది లాజరు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మొదటి విడత అంగన్వాడి శిక్షణ తరగతులు



**నందిగామ, మార్చి 13, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలలో పోషణ్ బి పడాయి బి మొదటి విడత శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఇన్చార్జి సిడిపిఓ కృష్ణకుమారి ఆధ్వర్యంలో సూపర్వైజర్లు కరుణకుమారి వెంకట రావమ్మ, తారా బీలు అంగన్వాడి కార్యకర్తలకు శారీరక అభివృద్ధి, సాంఘిక ఉద్యోగ వికాసం, భాషాభివృద్ధి, మేధావివృద్ధి అంశాలను, తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు 21 అంగవైకల్యం తోపాటు అంగన్వాడి కేంద్రాల వచ్చే పిల్లలకు ప్రాథమిక దశలోనే ఆరోగ్య శారీరక మానసిక సమస్యలు గుర్తించడంపై కేవీ నాగమల్లేశ్వరరావు వివరించారు, నందిగామ డివిఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో లింగాలపాడు, అనాసాగరం సెక్టార్ లోని ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తోపాటు అంగనవాడి వర్కర్లకుభేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా న్యాయవాది కొమ్మినేని మౌళేశ్వర రావు, బాలల చట్టాలు బాల్యవివాహాల నిర్మూలన, గృహహింస, లింగ నిర్ధారణ చట్టాలపై సదస్సులో తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లూరు ఆరోగ్య అధికారిని వెంకట నరసమ్మలో ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.







## అమ్రిత సాయిలో మెగా రక్తదాన శిబిరం

**కంచికచర్ల మార్చి 13 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో విజయవాడ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యం తో మెగా రక్త దాన శిబిరం గురువారం ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రామమోహనరావు తెలిపారు. అమ్రిత సాయి యన్.యస్.యస్ ఆద్వర్యంలో, రెడ్ క్రాస్ సెంటర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యస్. మదన్ మోహన్ సౌజన్యం తో ఏర్పాటు చేసిన ఈ రక్త దాన శిబిరాన్ని సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ మోహన రావు ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం దొరకక పోవటం వల్ల చాలా మరణాలు సంభవిస్తున్నాయని, వీటిని ఆపాలంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని విద్యార్థులను కోరారు. అమ్రిత సాయి విద్యార్థులు చదువు తో పాటు ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజం పట్ల తమ వంతు భాద్యత చూపించటం పట్ల హర్షం వ్యక్తం చేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 3 నెలలకు ఒక సారి రక్తదానం చేయవచ్చునని, దీని వలన మీరు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, రక్తం అవసరమైన వారికి జీవితాన్ని ఇచ్చిన వారు అవుతారని సూచించారు. ఈ శిబిరం లో మొత్తం 102 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ రక్త దాన శిబిరం లో అమ్రిత సాయి కళాశాల విద్యార్థులు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, యన్.యస్.యస్ కో ఆర్డినేటర్ పి శ్రీనివాస రావు, ప్రోగ్రాం ఆఫీసర్ బి. సాయి రామ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం




**పమిడిముక్కల మార్చి 13 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం భక్తుల కోలాహలం నడుమ అత్యంత వైభవంగా రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం నిత్యోపాసన, బలిహరణ, నిత్యహోమం కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు అగస్త్యరాజు రామ మోహనరావు, కార్యనిర్వహణ అధికారి ఆర్.మాధవీలత పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో భక్తులు విశేష సంఖ్యలో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## విద్యార్థినులు చదువుతోపాటు జీవితంపట్ల అవగాహన కలిగివుండాలి : జడ్జ్ వాసుదేవ్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** విద్యార్థినులు తమ విద్యాభ్యాసంతోపాటు సమాజంలో జరిగే కొన్ని అవాంఛనీయ విషయాలపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్. వాసుదేవ్ అన్నారు. గుడ్లవల్లేరు ప్రభుత్వ బిసి కళాశాల బాలికల సంక్షేమ వసతి గృహంలో పోక్సో చట్టం, సైబర్ నేరాలు, సెక్సువల్ వేధింపులు, గుడ్, బ్యాడ్ టచ్లపై,, ప్రభుత్వం రక్షణలు చట్టాలపై ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ వాసుదేవ్ వసతిగృహ బాలికలకు అవగాహన చేసారు. అలాగే వసతి గృహాన్ని పరిశీలించిన జడ్జ్ వాసుదేవ్ విద్యార్థులకు కల్పించవలసిన వసతులు, ఆవరణలో చేయవలసిన మార్పులపై అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ కె. గురవమ్మ, వార్డెన్ బి.బేబిలకు పలు సూచనలు చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ లోకరాజు, గుడివాడ సహాయ మహిళా సంక్షేమ అధికారిణి పద్మావతి, ఎస్ఐ సత్యనారాయణ లు చట్టం, రక్షణలు, విద్యార్థినుల జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన చేసారు. ప్యానెల్ అడ్వకేట్ పి. వెంకటరాజు, విఆర్వో ఎస్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.3 కోట్లతో డ్రైనేజీ పనులు గుండేరు మేజర్ డ్రైనేజీలో పనులు ప్రారంభం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో నియోజకవర్గంలో డ్రైనేజీల అభివృద్ధి పనులకు రూ. మూడు కోట్లు మంజూరైనట్లు తూర్పుకృష్ణా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, యువనేత మండలి వెంకట్రామ్లు తెలిపారు. గురువారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం నుంచి మాజేరు వరకూ గుండేరు మేజర్ డ్రైనేజీలో కిక్కిస తొలగింపు పనులను వారు ప్రారంభించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రూ.27.63 లక్షలతో గుండేరు మేజర్ డ్రైనేజీతో సహా అనుబంధ మీడియం, మైనర్ డ్రైనేజీలు బండిరేవుకోడు, మంగలివానిసింకు, గొర్రుకోడు, మాజేరు రోడ్డు సైడ్ డ్రైనేజీ, చెన్నకేశవ కోడులతో పాటు దాదాపు 20 కిలోమీటర్ల పొడవునా కిక్కిస తొలగింపు పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే వ్యవసాయ సీజన్ దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దూరదృష్టితో నియోజకవర్గానికి మూడు కోట్ల రూపాయల నిధులు సాధించి గుండేరు, రత్నకోడు సహా పలు మేజర్, మీడియం, మైనర్ డ్రైనేజీల్లో కిక్కిస తొలగింపు, పూడికతీత పనులు చేపట్టనున్నారనీ, తద్వారా తమది రైతు ప్రభుత్వమని మరోసారి నిరూపించారన్నారు. వైసీపీ హయాంలో తూతూమంత్రంగా పనులు చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. ముంపు సమస్య తొలగించేందుకు కనీసం ప్రతిపాదనలు కూడా పంపకుండా వైసీపీ పాలకులు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సారథ్యంలో పంట కాలువలు, డ్రైనేజీల్లో తూటుకాడ, గుర్రపుడెక్క తొలగింపు చర్యలు యుద్ధప్రాతిపదికన నిర్వహించినట్లు తెలిపారు.

చల్లపల్లి డ్రైనేజీ డీఈ జె. బాబూనాయక్, చల్లపల్లి డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, నీటిసంఘం అధ్యక్షులు పరిశె చలపతిరావు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఏఈ చిరంజీవి, టీడీపీ నేతలు గుడివాక శివరావు, గువ్వాబత్తిన నాగేశ్వరరావు, దిరిశం వెంకట్రావ్, బండే రాఘవ, తుమ్మలగుంట గోపాలకృష్ణ, సింహాద్రి పవన్, గుడివాక నరహరి, మండలి సుధీర్, మురాద్ బేగ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి



**గన్నవరం, మార్చి 13, మేజర్ న్యూస్ :** పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న అధిక పని భారంతో పాటు పని ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవోకి వినతి పత్రం సమర్పించారు. పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షులు సరోజిని మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు వివిధ రకాల సర్వేలు, ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలతో తీవ్ర పని భారానికి గురవుతున్నారని చెప్పారు. సెలవుల్లో, పండుగ రోజుల్లో కూడా పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. నెలలో ఒక్క రోజు కూడా కుటుంబ సభ్యులతో సమయం గడపలేక, వివిధ రకాలైన అనారోగ్యాలకు గురవుతూ తీవ్రమైనటువంటి మానసిక ఒత్తిడికి లోనవుతునట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శిల పై పడుతున్న అధిక పని భారం నుండి పని ఒత్తిడి నుండి ఉపశ మనం కల్పించేలాగా తగుచర్యలు తీసుకోవాల్సింది గా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. అసోసి యేషన్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ... సచివాల యాల్లో సిబ్బంది రోజు వారి కార్యక్రమాలతో క్షణం తీరికలేని పరిస్థితి నెలకొం దన్నారు. ప్రతిరోజూ ఉద్యోగులు మిస్సింగ్ సిటిజన్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, వర్క ఫ్రేమ్ హోం సర్వే, హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ వంటి పనులు ఒత్తిడిలో ఉంటున్నారని తెలిపారు. సెలవు రోజుల్లో కూడా పనిచేయడం వల్ల మానసిక రుగ్మ తలకు గుర వుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్ నాయకులు చెన్న కేశవరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరంగా కార్యదర్శులు ఇంటి పన్నుల వసూళ్ళు, కుళాయి పన్నుల వసూళ్లు, లైసెన్సులు వసూళ్లు, లిజ్ వసూళ్లు, వేలం పాటలు, సంపద కేంద్రాల నిర్వ హణ, వర్మి కం పోస్టు తయారీ, వాటర్ ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్, ప్రతి మూడవ శనివా రం స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాలు అమలు చేయించడానికి పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం ఆలోచించి పంచాయతీ, గ్రామ సచివాలయాల్లో ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలని విన్నవించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షలకు 505 మంది విద్యార్థులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మార్చి 17 నుండి 10వ తరగతి 2025 మార్చి పరీక్షలకు గుడ్లవల్లేరు మండలంలో 505 మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ల విద్యార్థులు హాజరు కానున్నారని మండల విద్యాశాఖాధికారులు జి.గోపాల రావు, జి.జగన్మోహనరావు తెలిపారు. మండలంలో కౌతరం జడ్పీ ఉన్నతపాఠశాల, డోకిపర్రు ఎస్ వి వి జి ఆర్ ప్రభుత్వ పాఠశాల, గుడ్లవల్లేరు ఎస్ఇఆర్ఎమ్ ఉన్నత పాఠశాల, అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలల్లో 4 పరీక్షాకేంద్రాల్లో పదవ తరగతి 2025 మార్చి పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేసియున్నామన్నారు. అలాగే వడ్లమన్నాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 65 మంది, కౌతరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 84 మంది, విన్నకోట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 57 మంది, పెంజెంద్ర జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 17 మంది, అంగలూరు ఎస్ఎల్ విబి ఉన్నత పాఠశాల విద్యార్థులు 40 మంది, అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు 74 మంది, డోకిపర్రు ఎస్ వి వి జి ఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 43 మంది, గుడ్లవల్లేరు ఎస్ఇఆర్ఎమ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 45 మంది, గుడ్లవల్లేరు ఎఎఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు 80 మంది వెరసి మొత్తం 505 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలకు హాజరుకు సిద్ధం అయ్యారని తెలిపారు.

## కాలనీల్లో సమస్యల పరిష్కారం చేయాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి నారాయణ రావునగర్ కాలనీ, కొత్తగా ఏర్పడిన కాలనీల్లో సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఎం నేతలు, స్థానికులు కోరారు. సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ప్రజా చైతన్యయాత్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచీ తెలుసుకున్న సమస్యలపై చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఈవో పివి. మాధవేంద్రరావులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు. రహదారులు, వీధిదీపాలు, డంపింగ్ యార్డు వద్ద ప్రహరీ నిర్మాణం తదితర సమస్యలతో వినతిపత్రం అందించారు.

## ఎరువు, పురుగు మందుల దుకాణాల తనిఖీ



**పెడన మేజర్ న్యూస్ :** మండలంలోని ఎరువు, పురుగు మందుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఏడీఏ ఎన్. రమాదేవి, మండల వ్యవసాయ అధికారి సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు చేశారు. స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్‌ను ప్రతిరోజూ అప్డేట్ చేసుకోవాలని, ఈ-పోస్ మెషిన్ బ్యాలెన్స్ గోడౌన్ బ్యాలెన్స్‌కు సరిపోవాలని, అలాగే ఫారం-'ఒ', ఫారం - జి3, పీసీలు కలిగిన ఎరువులు, పురుగు మందులు మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు. తద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. డీలర్లు వ్యవసాయ శాఖ సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ



**పామర్రు మార్చి 13 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు సంబంధించి సభ్యులకు వచ్చిన నూతన సభ్యత్వం కార్డులను పామర్రు మండలం కొండిపర్రు గ్రామంలో ఆ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. సభ్యత్వ నమోదుకు సంబంధించి బీమా కూడా ఉండటంతో పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. సభ్యత్వం తీసుకున్న వారికి నూతన కార్డులు రాగా వాటిని ఆ పార్టీ నాయకులు పంపిణీ చేయడం ప్రారంభించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకవరపు వీరాంజనేయులు, బూత్ కమిటీ ఇంచార్జిలు పసుపులేటి విజయకుమార్ ముదునూరు సువర్ణ రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తున్నారు.

# ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా బోర్స్‌ను పునరుద్ధరించండి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా బోర్స్‌ను పునరుద్ధరించండని వీఎంసీ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా డివిజన్లోని సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు స్థానిక కార్పొరేటర్ ఉద్దంటి సునీతతో కలిసి ఒకటవ డివిజన్ ప్రాంతంలో గల మధుర నగర్ పప్పుల మిల్ సెంటర్, రైల్వే ట్రాక్ ఏరియా, గుణదల నుండి రామవరప్పాడు వెళ్లే సర్వీస్ రోడ్, కార్మల్ నగర్, వివిఎంసి ఎంప్లాయిస్ కాలనీ, పరిసర ప్రాంతాలన్ని పర్యటించి పరిశీలించారు. కార్పొరేటర్‌తో ఒకటవ డివిజన్లో ఉన్న సమస్యలను మొత్తం తెలుసుకొని ఆ సమస్యలు ఉన్న ప్రాంతాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వాహణ, దోమల సమస్యలను తెలపగా అధికారులు ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. విఎంసి ఎంప్లాయిస్ కాలనీ పర్యటించి ఆ ప్రాంతంలో అభివృద్ధి చేయాలని రోడ్లను, స్ట్రీట్ లైట్లను, తదితర మౌలిక వసతులు అన్ని కల్పించి ఆరు నెలలలో ఆ కాలనీ అభివృద్ధిపరిచేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాలలో పారిశుద్ధ నిర్వహణ సక్రమంగా జరగాలని, యజమానులకు నోటీసులు జారీ చేసి వారి స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని, దాని ఎప్పటికప్పుడు సానిటరీ ఇన్స్పెక్టర్లు, అధికారులు పర్యవేక్షిస్తుండాలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.సురేష్‌బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లత, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి వెంకటనారాయణ, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## నగర సుందరీకరణ పెంచేందుకు చర్యలు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర అందాన్ని మరింత పెంచేందుకు సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం ఉదయం ప్రధాన కార్యాలయం ముందు గల కాలువ సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర నగర అందాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు అధికారులు పర్యవేక్షించి హరితాన్ని పెంచే దిశగా ప్రాంతాలను పరిశీలించి, ఒక నివేదికను సమర్పించాలని అన్నారు. ఆ ప్రాంతాలను సుందరీకరించటమే కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ, కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి. సత్యకుమారి, పార్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంచార్జ్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీవో శ్రీనివాస్ నాయక్ కు, వినతి పత్రం అందజేసిన బీ.సీ సంక్షేమ సంఘం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ప్రాంతీయ రవాణా కార్యాలయనికి కేటాయించిన స్థలంలో భవన నిర్మాణం చేపట్టి సంబంధిత కార్యకలాపాలను అక్కడ నుంచి నిర్వహించాలని ఆ.ర్టీ.వో శ్రీనివాస్ నాయక్ కు, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం గురువారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రాంతీయ రవాణా కార్యాలయానికి కేటాయించిన స్థలం మచిలీపట్నంలో ఉన్నప్పటికీ, భవన నిర్మాణం చేపట్టకుండా అద్దె భవనాలో కార్యాలయ విధులు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఇది ప్రజాధనం వృధా కదా అన్నారు. కాబట్టి 12 మండలాలకు సంబంధించిన ఆ.ర్టీ.వో కార్యాలయాన్ని వెంటనే నిర్మించి అక్కడి నుంచే కార్యకలాపాలను నిర్వహించాలని ఆ.ర్డీ.వోను కోరామన్నారు.అలాగే వాహనాలకు ఫ్యాన్సీ నెంబర్లు, లక్కీ నెంబర్లు కోసం వాహనదారులు రుసుము చెల్లించి బిడ్ వేయడం జరుగుతుందన్నారు. అందు కోసం వారు ఎంత మొత్తం రుసుము చెల్లించారో గతంలో ఆన్లైన్లో డిస్ప్లే చేయడం జరిగేదన్నారు. కానీ గత కొంతకాలంగా డిస్ప్లే చేయడం లేదని, ఈ సౌకర్యాన్ని మరల పునరుద్ధరించాలని, దీనివల్ల వాహనదారులకు బిడ్ పై తగిన అవగాహన ఏర్పడుతుందన్నారు. పైన తెలిపిన అంశాలను పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆర్టీవో శ్రీనివాస్ నాయక్ కు బీ.సీ సంక్షేమ సంఘం తరపున వినతి పత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపట్ల నాని, ధనికొండ చిన్ని, భోగిరెడ్డి చిన సుభాని, బబ్బు, నేల పాల దుర్గ, చేబోయిన కోటేశ్వరరావు, పాండు, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.



## శాసనసభ్యుల క్రీడల పోటీలకు స్టేడియంలో ఏర్పాట్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శాసనసభ్యుల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలకు స్టేడియంలో ఏర్పాట్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయండి అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్ లో గల ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి 18 నుండి 20, 2025 వరకు జరిగే గౌరవనీయులైన శాసనసభ్యుల క్రీడల పోటీల కొరకు ఎటువంటి లోపం లేకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. క్రీడల పోటీల నిర్వహణ లో విజయవాడ నగరపాలక సంస్థ వారి తరఫునుండి కావాల్సిన ప్రతి ఏర్పాటును ఎటువంటి అంతరాయం లేకుండా సత్వరమే పూర్తి చేయాలన్నారు. మధ్యాహ్నం మూడు నుండి మొదలయ్యే క్రీడల పోటీలకు రాత్రిపూట అవసరమయ్యే ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చెయ్యాలన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథరెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** గురువారం 2వ, 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 46 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఎనిమిదవ అడిషనల్ మెట్రో పాలిటన్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 46 మందిలో 12 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మిగిలిన 34 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. తెలియజేశారు.



## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సనాతన ధర్మం వర్ధిల్లాలని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని హిందువులంతా ఏకమై ఐకమత్యంతో కలిసి మెలిసి జీవించాలి అని మన దేవాలయాలు నిత్య కళ్యాణం పచ్చ తోరణాలతో కలకల్లాడుతూ ఉండాలని కోరుకుంటూ ఈనెల 10వ తేదీ ఉదయం యానం దగ్గరలో ఉన్న బైరవపాలెం గ్రామం నుండి అరుణాచలం రామేశ్వరం సందర్శన నిమిత్తం వనమూడి శివరామకృష్ణ బయలుదేరారు. 12వ తేదీ బుధవారం రాత్రి అవనిగడ్డ చేరుకోగా అవనిగడ్డ ఆర్ఎస్ఎస్ కృష్ణాజిల్లా భౌతిక ప్రముఖు కోలా శ్రీమన్నారాయణ వనమూడి శివరామకృష్ణ కి వసతి కల్పించారు. గురువారం ఉదయం అవనిగడ్డలోని లక్ష్మీనారాయణ. రాజరాజేశ్వరి సహిత రాజశేఖర్ స్వామి వారి దేవాలయాలను దర్శించుకుని యాత్రను తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ యాత్రలో మధ్యలో ఉన్న దేవాలయాలను సందర్శిస్తూ తన యాత్ర కొనసాగిస్తానని తమిళనాడులో ఉన్న దేవాలయాలను అన్నిటిని సందర్శించాలని కోరికతో యాత్ర చేపట్టానని అన్నారు. ఇటీవల వారి గ్రామం నుండి కాశి అక్కడనుండి అయోధ్య కూడా పాదయాత్ర ద్వారా దర్శించుకోవడం జరిగిందన్నారు వీరి యాత్ర నిరాటంకంగా కొనసాగాలని కోరుకుంటూ అవనిగడ్డలు పెద్ద ఎత్తున వీడ్కోలు పలికారు వీడ్కోలు పలికిన వారిలో నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ తుంగల వెంకటగిరి. బిజెపి సీనియర్ నాయకులు మునగాల బాలకృష్ణ. మానేపల్లి అజయ్ కుమార్. విహెచ్పి నుండి కమిలి సుబ్రహ్మణ్యం కోలా సాయి గుడిసేవ విష్ణు. అన్నపరెడ్డి కృష్ణ వంగర శేషగిరిరావు అందేపల్లి ప్రసాద్ రాజనాల సత్యనారాయణ తదితరులు వంతెన సెంటర్లో గల ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద సాదరంగా వీడ్కోలు పలికారు.

## వాహనదారులకు బిగ్ అలర్ట్..

### నో పార్కింగ్ లో వాహనాలు నిలిపితే జరినామా తప్పదు



**నందిగామ, మార్చి 13, మేజర్ న్యూస్:** పట్టణం లో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో ప్రజలు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్నారు. వాహనదారులు నో పార్కింగ్ బోర్డు చూసి కూడా పార్కింగ్ చేస్తున్నారని ఈ క్రమంలోనే ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్, సిబ్బంది సమస్యలు, రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు కారు వీల్ లాక్ చేశారు. ప్రస్తుతానికి కారు ఓనర్ కి కౌన్సిలింగ్ ఇచ్చి మరోసారి వాహనం నో పార్కింగ్ జూన్లో పెడితే జరినామా విధిస్తామని తెలిపారు. నందిగామ పట్టణంలో వాహనదారులు తస్మాత్ జాగ్రత్త ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని ఎస్ఐ నరేష్ కోరారు.

## గుడ్లవల్లేరు పంచాయతీలో అనధికార జోక్యం, వసూళ్ళపై ఎంపిడిఓ కు వినతి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీనందు కార్యదర్శి ప్రమేయం లేకుండా అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ జనన మరణ ధృవపత్రాల్లో, అన్ని పాలనాపరమైన వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ప్రజలను హింసిస్తూ అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారంటూ ఆరోపిస్తూ టిడిపి కార్యకర్త మురాల నరేష్ గుడ్లవల్లేరు ఎంపిడిఓ విజయసారధికి వినతిపత్రం అందచేసారు. అలాగే డ్రైనేజీలను ఆక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నా, పంచాయతీ వెనకున్న చెరువు స్థాయినిమించి నీరు పెడుతున్నా, చెరువులో కళేబరాలనువేసి దుర్వాసనతో ప్రజలను యిబ్బంది పెడుతున్నా అధికారులు స్పందించడంలేదని, విచారణ చేసి న్యాయం చేయాలంటూ నరేష్ ఎంపిడిఓ కు విన్నవించారు.

# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు అందరికి ఆదర్శం



### బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉప ప్రధానిగా వ్యవహారించిన బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలు అందరికి ఆదర్శమని అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని రాణిగారితోటలోని గుడ్ మార్నింగ్ టీ స్టాల్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దెరామమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, భారత పార్లమెంట్‌లో నలభై సంవత్సరాల పాటు మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహారించారని కొనియాడారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో బాబు జగ్జీవన్‌రామ్ కీలక పాత్ర పోషించాడని చెప్పారు. 1946 సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి జవహార్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ హాయంలో అతి చిన్న వయస్సులోనే కార్మిక శాఖా మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా బాబు జగ్జీవన్ రామ్ బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించారన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి రోజును సామానత్వ దినోత్సవంగా జరుపుకుంటామని చెప్పారు. అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని, విగ్రహా ఏర్పాటు చేస్తున్న సభ్యులను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభినందించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పేరెల్లి అలీషా మాదిగ, తూర్పు నియోజకవర్గం కో - ఇంచార్జ్ వేల్పుల సురేష్ మాదిగ, మాదిగ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వేల్పుల శౌరి, పాతకోటి బాబురావు చింతా బుచ్చిబాబు, వేల్పుల గురవయ్య, అయిత మహేష్, రెడపోగు ప్రేమ్ కుమార్, దుర్గాప్రసాద్ మాదిగ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లో పారిశుధ్య నిర్వాహణలో ఎటువంటి లోపం ఉండకూడదు






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అన్నా క్యాంటీన్ల పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండ రాదని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా అజిత్ సింగ్ నగర్ అన్న క్యాంటీన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లో వచ్చిన ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని అందుకు పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, భోజనం అనంతరం పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని అధికారుల ఆదేశించారు. నోడల్ ఆఫీసర్లు అందరూ తమ తమ అన్న క్యాంటీన్లో ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇన్జినియర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యకుమారి, పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### రుద్రవరంలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

**రెడ్డిగూడెం, మార్చి 13, మేజర్ న్యూస్ :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో మంజూరు అయిన సిమెంట్ రోడ్ల పనులు గురువారం గ్రామ పార్టీ నాయకులతో కలిసి టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో. అంతర్గత రహదారుల ను అభివృద్ధి పరిచి గ్రామాలను సుందరంగ తీర్చిదిద్దటమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని ఇది నూతన మార్గానికి నాంది అభివృద్ధే మా శాసనసభ్యుల లక్ష్యం అని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న శాసనసభ్యులకు గ్రామ ప్రజలు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్లలో మెనూ కచ్చితంగా అమలయ్యేలా చర్యలు

### నిర్వహణపరంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతర పర్యవేక్షణ

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అన్నా క్యాంటీన్లలో మెనూ కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందని.. అదే విధంగా నిర్వహణపరంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతర పర్యవేక్షణ ఉంటోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం రాత్రి విజయవాడ అర్బన్, వన్‌టౌన్ గాంధీ మహిళా కళాశాల వద్ద అన్నా క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియాతో పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. భోజనం నాణ్యత ఎలా ఉందో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం ఆవకాశం కల్పించిందన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని.. ఇలాంటి ఓ మంచి కార్యక్రమంలో భాగమవుతున్న సిబ్బంది నిబద్ధత, సేవా దృక్పథంతో సేవలు అందించాలని సూచించారు. ప్రతి క్యాంటీన్‌లోనూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.





### వేసవిలో తాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**నందిగామ, మార్చి 13, మేజర్ న్యూస్:** వేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం రామన్నపేటలోని ఫిల్టర్ బెడ్‌లను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్‌లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని క్లోరినేషన్ ప్రక్రియను ఎల్లప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని నందిగామ పట్టణానికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని రామన్నపేట నుండి నందిగామ మధ్యలో ఉన్న పైప్‌లైన్ మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తాగునీరు సకాలంలో సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఈ వి రమణబాబు, చిన్న వెంకటేశ్వరరావు, రంగారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### రాష్ట్రంలో పెన్షన్లు ఎందుకు తొలగిస్తున్నారో తెలపాలి

#### శాసనమండలిలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



**నందిగామ, మార్చి 13, మేజర్ న్యూస్:** ఏపీ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గురువారం నాడు మాట్లాడారు... రాష్ట్రంలో పెన్షన్ల తొలగింపుపై జరిగిన చర్చలో పాల్గొని, ప్రభుత్వాన్ని డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రశ్నించారు. ఏ ప్రాతిపదికన పెన్షన్లు తొలగిస్తున్నారో చెప్పాలి. గతంలో 6 అంశాలపై పెన్షన్లు వెరిఫై చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వం 13 అంశాలను పరిగణలోకి తీసుకొని పైలెట్ సర్వే చేస్తున్నారు. పెన్షన్ల తొలగింపులో దివ్యాంగులకు 15 రోజుల్లో సదరన్ సర్టిఫికెట్ ఇవ్వాలంటున్నారు. సదరన్ వెరిఫికేషన్ స్లాట్ దొరకడానికే నెల రోజుల సమయం పడుతుంది. ఏ ప్రాతిపదికన డప్పు కళాకారుల పెన్షన్లు తొలగించారో చెప్పాలి అని ప్రశ్నించారు. చిరునామా మారితే పెన్షన్లు తొలగించేస్తున్నారు. పెన్షన్ల తొలగింపులో మానవీయకోణంలో ఆలోచించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ కోరారు.

### ఎస్పీకి మెమొరాండం ఇచ్చిన విశ్వ హిందూ పరిషత్ సభ్యులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావుకి రాయచోటిలో హిందువుల మీద జరిగిన లాఠీ చార్జి మీద విశ్వ హిందూ పరిషత్ సభ్యులు, జిల్లా కార్యదర్శి అల్లూరి కాంతా రావు, మచిలీపట్నం ప్రఖండ అధ్యక్షులు పులపర్తి శ్రీనివాసరావు, మోపిదేవి ఖండ అధ్యక్షులు అరజా ఏడుకొండలు, ప్రముఖ న్యాయవాది బిజెపి నాయకులు కూనపు రెడ్డి శ్రీనివాసరావు, జిల్లా ప్రచార ప్రముఖ్ గరికిపాటి వెంకట్రావు, డాక్టర్ ఉడత్తు శ్రీనివాసరావు మెమొరాండం ఇచ్చారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999